అవ్వటమనేది తప్పనిసరి. కర్మాతీతంగా అవ్వకుండా వెంట వెళ్ళలేరు. వెంట ఎవరు వెళ్తారు? ఎవరైతే సమానం అవుతారో వారే వెళ్తారు. బ్రహ్మాబాబాను చూసారు కదా, కర్మాతీతస్థితిని ఎలా పొందారు? కర్మాతీతంగా అవ్వటంలో అనుసరించడం అంటే వెంట వెళ్ళడానికి యోగ్యులుగా అవ్వటం. ఈ రోజే ఇంతే చెప్తున్నాను, ఇంత వరకు పరిశీలించుకోండి. తర్వాత మిగిలింది వినిపిస్తాను. మంచిది.

**సర్వ అధికారి స్థితిలో స్థితులయ్యే వారికి, కర్మబంధనను కర్మసంబంధంలోకి మార్చుకునే వారికి, కర్మబోగాన్ని కర్మయోగం యొక్క స్థితిలో శూలాన్ని ముల్లుగా చేసుకునేవారికి, ప్రతి సెకను కళ్యాణాన్ని అనుభవం చేసుకునేవారికి, సదా బ్రహ్మాబాబా సమానంగా సమీపస్థితిని అనుభవం చేసుకునే విశేషాత్మలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.**

## మననశక్తి మరియు మగ్నస్థితి ...... 23-12-87

**కిస్‌మిస్ వలె మధురంగా తయారుచేసేటువంటి, డబల్ రాజ్యాధికారిగా తయారుచేసే టువంటి, ప్రతి రోజు సంతోషం యొక్క ఆహారం తినిపించే బాప్‌దాదా మాట్లాడుతున్నారు.**

ఈరోజు డబల్ కిరీటధారి, డబల్ రాజ్యాధికారిగా తయారుచేసేటువంటి బాబా విశేషంగా తన యొక్క డబల్ విదేశీ పిల్లలను కలుసుకోవడానికి వచ్చారు. బాప్‌దాదా చూస్తున్నారు– నలువైపుల ఉన్న డబల్‌విదేశీ స్నేహి, సహయోగి పిల్లలు సదా ఉత్సాహ, ఉల్లాసాలతో స్నేహం మరియు సేవ రెండింటిలో ముందుకి వెళ్తున్నారు. ప్రతి ఒక్కరి మనస్సులో బాబా యొక్క ప్రత్యక్షత జెండా ఎగరవేయాలి అనే ఉత్సాహం ఉంది. ప్రతి రోజు ఉత్సాహంతో సంగమయుగం యొక్క ఉత్సవాన్ని అనుభవం చేసుకుంటూ ఎగురుతూ వెళ్తున్నారు. ఎందుకంటే ఎక్కడ ప్రతి సమయం ఉత్సాహం ఉంటుందో, బాప్‌దాదా యొక్క స్మృతి ద్వారా మిలనం యొక్క ఉత్సాహం, సేవ ద్వారా ప్రత్యక్షఫల ప్రాప్తి యొక్క ఉత్సాహం – ఈ రెండు ఉత్సాహాలు ప్రతి సెకను, ప్రతి రోజు ఉత్సవంగా అనుభవం చేయిస్తాయి. ప్రపంచం వారు విశేషంగా ఉత్సవం రోజునే ఉత్సాహాన్ని అనుభవం చేసుకుంటారు కానీ బ్రాహ్మణాత్మలకు సంగమయుగమే ఉత్సవయుగం. ప్రతి రోజు క్రొత్త ఉత్సాహం, ఉల్లాసం స్వతహాగానే అనుభవం అవుతూ ఉంటాయి. అందువలనే సంగమయుగం యొక్క ప్రతి రోజూ సంతోషం యొక్క ఆహారం తింటూ, బాబా ద్వారా లభించిన అనేక ప్రాప్తుల యొక్క గుణాలను పాడుతూ డబల్ లైట్ అయ్యి సదా ఉత్సాహంలో నాట్యం చేస్తూ ఉంటారు.

ఉత్సవంలో ఏమి చేస్తారు? తింటూ ఉంటారు, పాడుతూ ఉంటారు మరియు నాట్యం చేస్తారు. ఇప్పుడు విదేశాల్లో విశేషంగా క్రిస్‌మస్ జరుపుకోవడానికి తయారీలు చేస్తున్నారు. తినటం, పాడటం, బాజాలు మ్రోగించటం, నాట్యం చేయటం – ఇదే చేస్తారు కదా! మరియు అందరూ కలుసుకుంటారు. మీరు ప్రతి రోజు ఏమి చేస్తున్నారు? అమృతవేళ నుండి రాత్రి వరకు ఇదే పని చేస్తున్నారు కదా! సేవ కూడా చేస్తున్నారు, సేవ అంటే జ్ఞాననృత్యం చేస్తున్నారు. బాప్‌దాదా యొక్క గుణాల యొక్క పాట ఆత్మలకి వినిపిస్తున్నారు! అంటే రోజూ ఉత్సవం జరుపుకుంటున్నారు కదా! సత్యమైన బ్రాహ్మణులు ఈ కార్యం చేయకుండా ఒక రోజు కూడా ఉండరు. సంగమయుగం

Created by Universal Document Converter

యొక్క ప్రతి రోజు ఉత్సాహంతో నిండిన ఉత్సవం యొక్క రోజు. వారైతే ఒకటి, రెండు రోజులు జరుపుకుంటారు. కానీ బాప్‌దాదా సదా కాలికంగా సంపన్నంగా మరియు సదా నిండుగా అయ్యే విధంగా బ్రాహ్మణపిల్లలను శ్రేష్ఠంగా చేస్తున్నారు, మరియు స్వర్ణిమ బహుమతి ఇస్తున్నారు. వారు ఈరోజు క్రిస్‌మస్ తాత వచ్చి బహుమతులు ఇస్తాడు అని క్రిస్‌మస్ రోజు కోసం ఎదురుచూస్తున్నారు. వారు క్రిస్‌మస్ తాతను జ్ఞాపకం చేస్తారు మరియు మీరు కిస్‌మస్ సమానంగా మధురంగా తయారుచేసే బాబాని జ్ఞాపకం చేస్తున్నారు. 21 జన్మల వరకు ఉండే బహుమతులు లభిస్తున్నాయి. ఆ వినాశీకానుక అయితే కొద్ది సమయం తర్వాత సమాప్తి అయిపోతుంది. ఈ అవినాశి కానుక అనేక జన్మలు మీ వెంట ఉంటుంది. వారు క్రిస్‌మస్ చెట్టుని అలంకరిస్తారు. బాప్‌దాదా ఈ బేహద్ ప్రపంచం యొక్క వృక్షంలో మెరుస్తున్న సితారలకు, సంగమయుగీ శ్రేష్ఠ సితారలకు, అవినాశి లైట్, మైట్ స్వరూపంలో స్థితులయ్యే అనుభవం చేయిస్తున్నారు. వారు కూడా నక్షత్రాలనే అలంకరిస్తారు. మీ మెరుస్తున్న నక్షత్రాలకు స్మృతిచిహ్నంగానే స్థూలంగా మెరిసే లైట్స్ రూపంలో చూపిస్తున్నారు. లైట్స్‌తో అలంకరిస్తారు లేదా పువ్వులతో అలంకరిస్తారు, ఇది ఎవరి స్మృతిచిహ్నం? ఆత్మిక సువాసన కల్గిన పువ్వులైన మీ బ్రాహ్మణాత్మల స్మృతిచిహ్నమే. ఈ అన్ని ఉత్సవాలు (పండుగలు) మీ సంగమయుగీ బ్రాహ్మణుల ఉత్సాహంతో నిండిన ఉత్సవాలకు స్మృతిచిహ్నం. సంగమయుగీ కల్పవృక్షంలో మెరిసే సితారలు, ఆత్మిక గులాబీలు బ్రాహ్మణాత్మలైన మీరే, మీ స్మృతిచిహ్నం మీరే చూసుకుంటున్నారు. అవినాశి బాబా ద్వారా అవినాశి రత్నాలుగా అవుతున్నారు, అందువలనే అంతిమ జన్మవరకు మీ స్మృతిచిహ్నన్ని చూసుకుంటున్నారు. డబల్‌రూపం యొక్క స్మృతిచిహ్నం చూస్తున్నారు. రకరకాలైన రూపాల ద్వారా, రకరకాలైన పద్ధతుల ద్వారా సంగమయుగీ స్మృతిచిహ్నన్ని చూస్తున్నారు మరియు రెండు, భవిష్య దేవతాపదవి యొక్క స్మృతిచిహ్నన్ని కూడా చూస్తున్నారు. కేవలం మీ రూపం యొక్క స్మృతిచిహ్నమే కాదు శ్రేష్ఠాత్మలైన మీ యొక్క శ్రేష్ఠ కర్మలకు కూడా స్మృతిచిహ్నం ఉంది. బాబా మరియు పిల్లల యొక్క చరిత్రకి కూడా స్మృతిచిహ్నం ఉంది. కనుక మీ స్మృతిచిహ్నం చూసి ప్రతి కల్పం మేము ఈవిధమైన విశేషాత్మలుగా అవుతున్నాము అని సహజంగా స్మృతి వస్తుందా! ఇంతకు ముందు అలా ఉండేవారు, అలా అవుతున్నారు మరియు ఇక ముందు కూడా అవుతారు.

బాప్‌దాదా సదా స్మృతిలో ఉండేవారి స్మృతిచిహ్నం చూసి సంతోషిస్తున్నారు. స్మృతిలో ఉండేవారికే స్మృతిచిహ్నం ఉంది. స్మృతి యొక్క మహత్వం స్మృతిచిహ్న రూపంలో చూస్తున్నారు. డబల్ విదేశీ పిల్లలకు తమ యొక్క స్మృతిచిహ్నం చూసి సంతోషంగా ఉంటుంది కదా! బాప్‌దాదాకి డబల్ విదేశీయులని చూసి డబల్ సంతోషం ఉంటుంది. ఎందుకు? కోనకోనలో కల్పపూర్వం వేరైపోయిన, విడిపోయిన పిల్లలు దొరికారు అని. పోగొట్టుకున్న వస్తువు మరలా దొరికితే సంతోషంగా ఉంటుంది కదా! బాబా దేశ, విదేశ పిల్లలందరినీ చూసి సంతోషిస్తున్నారు. డబల్ విదేశీ పిల్లలు రకరకాలైన ధర్మాలలో ఉంటూ, రకరకాలైన విధి, విధానాల పరదాలో ఉంటూ కూడా ఈ పరదాను సహజంగా సమాప్తి చేసే బాబా వారిగా అయ్యారు. ఈ పరదాను తొలగించుకునే విశేషత వారిలో ఉంది. పరదా లోపల ఉంటూ కూడా బాబాని తెలుసుకునే విశేషత డబల్ విదేశీయులకు ఉంది. కనుక డబల్ సంతోషం ఉంది కదా! డబల్‌విదేశీ పిల్లల యొక్క నిశ్చయం మరియు నషా అలౌకికమైనది. బాప్‌దాదా ఈరోజు నలువైపుల ఉన్న డబల్‌విదేశీ పిల్లలలో

Created by Universal Document Converter

విశేషంగా సదా ఉత్సాహంలో ఉండే, ప్రతిరోజు ఉత్సవం జరుపుకునే, ప్రతి రోజు వరదాత బాబా ద్వారా విశేషంగా వరదానం లేదా విశేష ఆశీర్వాదాలు తీసుకునే వజ్రతుల్య కానుక విశాల హృదయంతో ఈ పెద్దరోజున ఇస్తున్నారు. సదా ఉత్సాహంతో నిండిన జీవితభవ, సదా సహజంగా ఎగిరేకళ యొక్క అనుభవీ శ్రేష్టజీవనభవ. మంచిది.

ఈరోజు వతనంలో బాప్‌దాదా మూడు రకాలైన పిల్లలను చూస్తున్నారు. ఆ మూడు రకాలు ఎవరు? 1.వర్ణన చేసేవారు 2.మననం చేసేవారు 3.అనుభవంలో లీనమయ్యేవారు. దేశ, విదేశీ పిల్లలందరిలో ఈ మూడు రకాలైన పిల్లలను చూసారు, వర్ణన చేసే బ్రాహ్మణులను చాలా మందిని చూసారు. మననం చేసేవారిని మధ్య సంఖ్యలో చూసారు, అనుభవంలో లీనమయ్యేవారిని వారి కంటే తక్కువ సంఖ్యలో చూసారు. వర్ణన చేయటం చాలా సహజం, ఎందుకంటే 63 జన్మల సంస్కారం. ఒకటి, వినటం మరియు రెండు, ఏదైతే విన్నారో దానిని వర్ణన చేయటం, ఇదైతే చేస్తూ వచ్చారు. భక్తిమార్గం అంటేనే వినటం లేదా కీర్తనల ద్వారా, ప్రార్ధనల ద్వారా వర్ణన చేయటం వెనువెంట దేహాభిమానంలోకి వచ్చేసిన కారణంగా వ్యర్ధం మాట్లాడటం అనేది వక్కా సంస్కారంగా ఉంది. ఎక్కడ వ్యర్ధమాటలు ఉంటాయో అక్కడ విస్తారం స్వతహాగానే ఉంటుంది. స్వచింతన అంతర్ముఖీగా చేస్తుంది, పరచింతన వర్ణన చేసే విస్తారంలోకి తీసుకు వస్తుంది. ఈ వర్ణన చేసే సంస్కారం అనేక జన్మల నుండి ఉన్న కారణంగా బ్రాహ్మణజీవితంలో కూడా అజ్ఞానం నుండి జ్ఞానంలోకి వచ్చారు కనుక జ్ఞానాన్ని వర్ణన చేయటంలో చాలా తెలివైనవారు అయిపోతున్నారు. వర్ణన చేసేవారు వర్ణన చేసినంతసేపు సంతోషం మరియు శక్తిని అనుభవం చేసుకుంటారు కానీ సదాకాలికంగా కాదు. నోటి ద్వారా జ్ఞానదాత యొక్క జ్ఞానం వర్ణన చేస్తున్న కారణంగా జ్ఞానానికి ప్రత్యక్షఫలంగా శక్తి మరియు సంతోషం ప్రాప్తిస్తాయి కానీ శక్తిశాలి స్వరూపం, సదా సంతోషస్వరూపంగా కాలేరు. అయినప్పటికీ ఇవి జ్ఞానరత్నాలు మరియు డైరెక్ట్ భగవానువాచ (స్వయంగా పరమాత్మ తెలియచేసినవి) కనుక శక్తిననుసరించి ప్రాప్తిస్వరూపంగా అవుతున్నారు.

మననం చేసేవారు ఏదైతే వింటారో దానిని మననం చేసి స్వయం కూడా ప్రతి జ్ఞానపాయింట్ యొక్క స్వరూపంగా అవుతారు. మననం చేసేవారు స్వతహాగానే గుణస్వరూపంగా, శక్తిస్వరూపంగా, జ్ఞానస్వరూపంగా మరియు స్మృతిస్వరూపంగా అవుతారు. ఎందుకంటే మననం చేయటం అంటే బుద్ధి ద్వారా భోజనాన్ని అరిగించుకోవటం. ఎలా అయితే స్థూలభోజనం కూడా అరగకపోతే శక్తిగా తయారవ్వదు. కేవలం నోటి యొక్క రుచి వరకే ఉండిపోతుంది. అలాగే వర్ణన చేసేవారికి కూడా కేవలం జ్ఞానం నోటి యొక్క వర్ణన వరకు ఉండిపోతుంది కానీ మననం చేసేవారు బుద్ధి ద్వారా ధారణ చేసి శక్తిశాలిగా అవుతారు. మననశక్తితో ఉండేవారు అన్ని విషయాలలో శక్తిశాలి ఆత్మలుగా అవుతారు. మననం చేసేవారు సదా స్వచింతనలో బిజీగా ఉన్న కారణంగా మాయ యొక్క అనేక రకాలైన విఘ్నాల నుండి సహజంగా ముక్తి అవుతారు. ఎందుకంటే బుద్ధి బిజీగా ఉంటుంది. మాయ కూడా బిజీ చూసి తొలగిపోతుంది. రెండవ విషయం – మననం చేయటం ద్వారా శక్తిశాలిగా అయిన కారణంగా స్వస్థితి ఏ పరిస్థితిలో ఓడిపోదు. మననశక్తితో ఉన్నవారు అంతర్ముఖీగా, సదా సుఖీగా ఉంటారు. సమయానుసారం శక్తులను కార్యంలో ఉపయోగించే శక్తి ఉన్న కారణంగా ఎక్కడ శక్తి ఉంటుందో అక్కడ మాయ నుండి ముక్తులుగా ఉంటారు. ఇటువంటి పిల్లలు విజయీఆత్మల జాబితాలోకి వస్తారు.

Created by Universal Document Converter

మూడవ రకం పిల్లలు - సదా సర్వ అనుభవాలలో లీనమై ఉండేవారు. మననం చేయటమనేది రెండవస్థితి కానీ మననం చేస్తూ లీనమవ్వటమనేది మొదటిస్థితి. లీనమై ఉండేవారు స్వతహాగానే నిర్విఘ్నంగానే ఉంటారు కానీ దానికంటే ఉన్నతస్థితి అయిన విఘ్నవినాశక స్థితి వారికి ఉంటుంది అంటే స్వయం నిర్విఘ్నంగా అయ్యి ఇతరులకు కూడా విఘ్నవినాశకులుగా అయ్యే సహయోగం ఇస్తారు. అనుభవం అన్నింటికంటే ఉన్నతమైన అధికారం. అనుభవం యొక్క అధికారంతో బాబా సమానంగా మాస్టర్ సర్వశక్తివంతుని స్థితిని అనుభవం చేసుకుంటారు. లీనస్థితిలో ఉండేవారు తమ అనుభవం యొక్క ఆధారంతో ఇతరులను కూడా నిర్విఘ్నంగా తయారుచేసే ఉదాహరణగా అవుతారుఎందుకంటే బలహీన ఆత్మలు వారి యొక్క అనుభవాన్ని చూసి స్వయం కూడా ధైర్యం పెట్టుకుంటారు, ఉత్సాహంలోకి వస్తారు, మేము కూడా ఆవిధంగా అవ్వగలము అని. లీనమై ఉండే ఆత్మలు సహజంగా బాబా సమానంగా ఉన్న కారణంగా స్వతహాగానే బేహద్‌వైరాగ్యవృత్తి కలిగినవారిగా,బేహద్ సేవాధారిగా మరియు బేహద్ ప్రాప్తి యొక్క నషాలో ఉండేవారిగా అవుతారు. లీనమై ఉండే ఆత్మలు సదా కర్మాతీతంగా అంటే కర్మబంధనకు అతీతంగా మరియు సదా బాబాకి ప్రియంగా ఉంటారు.

మననం చేసే ఆత్మ సదా తృప్తి ఆత్మగా, సంతుష్ట ఆత్మగా, సంపూర్ణతకు అతి సమీప ఆత్మగా ఉంటుంది. సదా అనుభవం యొక్క అధికారం ఉన్న కారణంగా సహజయోగిగా, స్వతహాయోగిగా, శ్రేష్ఠజీవితాన్ని, అతీతమైన మరియు ప్రియమైన జీవితాన్ని అనుభవం చేసుకుంటారు. వారి నోటి నుండి వచ్చే మాటలు అనుభవీ మాటలు కనుక మనస్సులో నిండిపోతాయి మరియు వర్ణన చేసేవారి మాటలు బుద్ధి వరకు కూర్చుంటాయి. కనుక మొదటి స్థితి ఏమిటి? అనేది అర్ధమైందా? మననం చేసేవారు విజయీగానే ఉంటారు కానీ సహజం మరియు సదా అనే విషయంలో తేడా వస్తుంది. లీనమై ఉండేవారు సదా బాబా స్మృతిలో ఇమిడిపోయి ఉంటారు. కనుక అనుభవాన్ని పెంచుకోండి కానీ మొదట వర్ణన నుండి మననంలోకి రండి. మననశక్తి లీనమయ్యేస్థితిని సహజంగా ప్రాప్తింపచేస్తుంది. మననం చేస్తూ ఉంటే స్వతహాగానే అనుభవం పెరుగుతూ ఉంటుంది. మననం చేసే అభ్యాసం చాలా అవసరం. మననశక్తితో ఉన్నవారు మరియు లీనమై ఉండేవారు సదా పూజ్యులుగా అవుతారు, వర్ణన చేసేవారు కేవలం మహిమాయోగ్యంగా అవుతారు. సదా మిమ్మల్ని మీరు మహిమాయోగ్యంగా మరియు పూజాయోగ్యంగా తయారుచేసుకోండి. అర్ధమైందా?

ముగ్గురూ సేవాధారులే కానీ సేవాప్రభావమనేది నెంబర్‌వారీగా ఉంటుంది. నెంబర్‌వారీగా కాకూడదు, నెంబర్‌వన్‌గా అవ్వాలి. మంచిది.

సదా తమని తాము డబల్ రాజ్యాధికారిగా, డబల్ కిరీటధారి శ్రేష్ఠాత్మగా అనుభవం చేసుకునేవారికి, సదా మననశక్తి ద్వారా లీనస్థితిని అనుభవం చేసుకునే వారికి, సదా బాబా సమానంగా అయ్యే అనుభవీలకు, మాస్టర్ సర్వశక్తివాన్ స్థితి యొక్క అనుభవీ మూర్తులకు, సదా తమ యొక్క శక్తిశాలి పూజ్యస్థితిని పొందే నెంబర్‌వన్, సదా విజయీ పిల్లలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.

Created by Universal Document Converter